క్లుప్తంగా

మహాసభలను జయప్రదం చేయాలి



నిజామాబాద్ రూరల్: ఖమ్మం జిల్లాలో ఈనెల 11, 12 తేదీల్లో నిర్వహించనున్న టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని (తెలంగాణ ప్రోగెసివ్ టీచర్స్ ఫెడరేషన్) టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల సత్య నారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని సారంగాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం ఆయన మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. సభలకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యాభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. హెచ్ఎం మనోహరస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన



ఖలీల్‌వాడి: నగరంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులకు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుండెపోటు వచ్చిన సమయంలో సీపీఆర్ ఎలా చేయాలని రెడ్‌క్రాస్ సొసైటీ వైద్యులు వారికి వివరించారు. ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ, తోట రాజశేఖర్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్‌తో యువతకు ఉపాధి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని, ఈ కోర్సుతో యువతకు ఉపాధి దొరుకుతుందని రెజ్లర్ ది గ్రేట్ ఖలీ పేర్కొన్నారు. నగరశివారులోని బోర్గాం(పి)లో గురువారం రేయాన్స్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, కార్పొరేటర్ సందగిరి సౌజన్య రాజశేఖర్, ప్రిన్సిపాల్ మహేందర్, హెడ్‌వోడీ జగన్‌తో కలిసి ఆయన కళాశాలను ప్రారంభించారు. భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్ అంటూ ఖలీ తన ప్రసంగాన్ని ప్రారంభించడంతో విద్యార్థులు కేకలు వేశారు. సిబ్బంది కిషోర్, శ్రీకాంత్, శ్రీవాణి, పటేల్ ప్రసాద్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని బడులపై చర్యలు తీసుకోండి



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రయివేటు బడులపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఆయన నగరంలోని డీఈవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్మూర్‌లో గతంలో ఉన్న నరేంద్ర హైస్కూల్ గుర్తింపును ఆల్ఫోర్స్ హైస్కూల్ యాజమాన్యం అద్దెకి తీసుకొని పాఠశాలను నిర్వహిస్తున్నారన్నారు. వెంటనే సదరు పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు ప్రిన్స్, వంశీ, మనోజ్, ఆకాష్, గంగాధర్, రాజు పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఎంఈవో కార్యాలయ ఆవరణలో గురువారం ఎండీఎం (మధ్యాహ్న భోజన ఏజెన్సీ) కార్మికులు సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి మాట్లాడుతూ.. ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించే సమ్మెలో ఎండీఎం కార్మికులు పాల్గొంటారని తెలిపారు. ఈమేరకు సమ్మె నోటీసును ఎంఈవోకు అందజేశామన్నారు. యూనియన్ ప్రతినిధులు గంగాధర్, లావణ్య, సాయమ్మ, కౌసల్య, గంగమణి పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

ఖలీల్‌వాడి: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు భూమయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు పిలుపునిచ్చారు. నగరంలోని కోటగల్లీలో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రజా, కార్మిక సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు సాయిరెడ్డి, దేవస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, బాబురావు, దేవన్న భూమన్న, సూర్య శివాజీ, మురళి, శివ కుమార్, గంగాధర్, పోశెట్టి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి
- పలు గ్రామాల్లో కొనసాగిన 'గావ్ చలో అభియాన్' కార్యక్రమం



గడ్కోల్‌లో మాట్లాడుతున్న దినేష్ కులాచారి



నగరంలో పెద్దోళ్ల గంగారెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

సిరికొండ/సుభాష్‌నగర్/డిచ్‌పల్లి/నిజామాబాద్ రూరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాలనలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి తెలిపారు. బీజేపీ అధిష్ఠానం ఆదేశాల మేరకు నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం పార్టీ నాయకులు 'గావ్ చలో అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పల్లె నిద్ర చేశారు. అనంతరం ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. అలాగే నగరంలోని మిర్చి కంపౌండ్, మార్వాడీగల్లిలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పెద్దోళ్ల గంగారెడ్డి యూహెచ్‌సీ, మహాజన వాడను సందర్శించారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. గంగారెడ్డిని పార్టీ శ్రేణులు సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో నిజామాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి పల్లె నిద్ర చేశారు. గురువారం గ్రామంలోని ఆలయాన్ని సందర్శించారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని పాల్దా గ్రామంలోని అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలను బీజేపీ నాయకులు సందర్శించారు. అనంతరం బీజేపీ కార్పొరేటర్ న్యాలం రాజును సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సతీష్ రెడ్డి, మహేందర్‌గౌడ్, జగన్‌రెడ్డి, కొండూర్ మధు, రాజేశ్వర్‌రెడ్డి, రామస్వామి, రోషన్‌లాల్ బోరా, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



పాల్దా గ్రామంలో సమావేశమైన బీజేపీ నాయకులు

సమస్యలను పరిష్కరించండి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సర్పల్లి తండావాసులు

సిరికొండ: మండలంలోని సర్పల్లితండాలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకుడు సంతోష్ నాయక్ కోరారు. ఈమేరకు గురువారం ఆయన తండావాసులతో హైద్రాబాద్ వెళ్లి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కలిశారు. తండాలో నెలకొన్న సమస్యలను వారు ఎమ్మెల్యేకు వివరించారు. అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను తండావాసులు సన్మానించారు. నాయకులు శివాజీనాయక్, మోజీరామ్, ఆసిఫ్, రాజేశ్వర్‌గౌడ్, లింగం, బన్నాజీ, లింబా, సక్రం, రాజేందర్ ఉన్నారు.

ఆధ్యాత్మికం

అన్నపూర్ణేశ్వరి దేవి ఉత్సవాలు ప్రారంభం



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ సమీపంలో గల త్రీహిల్స్ అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయంలో గురువారం వార్షిక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా గ్రామస్తులు అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు శోభాయాత్ర నిర్వహించి, ఆలయానికి తీసుకెళ్లారు. అలాగే ఆంజనేయ స్వామి, కుమారస్వామి ఆలయాల్లో యజ్ఞం చేశారు. నేడు ఆలయంలో కుంకుమార్చన, రథోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

నేడు లొంకలో పుణ్య స్నానాలు



సిరికొండ: మండలంలోని పుణ్యక్షేత్రం లొంక ఆలయం వద్ద శుక్రవారం మాఘ శుద్ధ బహుళ అమావాస్యను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు.. మాఘ అమవాస్య సందర్భంగా లొంకలోని పుష్కరిణిలో భక్తులు పుణ్య స్నానాలు చేస్తారని, ఇందుకోసం ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. అలాగే ఆలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం



నిజామాబాద్ సిటీ: నగరంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం రాత్రి మాస శివ రాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అర్చకుడు శ్రీ ఏలేటి పశుపతి శర్మ ఆధ్వర్యంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటి చైర్మన్ గాండ్ల లింగం, ఈవో రవీందర్, భక్తులు పాల్గొన్నారు.

'గృహజ్యోతి'పై అవగాహన సదస్సు





నగరంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ట్రాన్స్‌కో అధికారులు.. ముల్లంగి(ఐ) గ్రామంలో..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు డివిజన్లలో ప్రజలకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహజ్యోతి పథకంపై ట్రాన్స్ కో అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. గృహజ్యోతి పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ వివరాలు సేకరించాలని సీనీయర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ సిబ్బందికి సూచించారు. అలాగే సుభాష్‌నగర్, ఎన్జీవోస్‌కాలనీ, ఎల్లమ్మగుట్ట, దుబ్బ, వినాయక్‌నగర్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ అధికారులు, సిబ్బంది తిరుగుతూ ప్రజలకు పథకంపై అవగాహన కల్పించారు. వినియోగదారులు కచ్చితంగా రేషన్‌కార్డు, ఫోన్ నంబర్, ఆధార్‌కార్డు నంబర్ వివరాలను తెలియజేయాలన్నారు. ఏడీఈలు తోట రాజశేఖర్, చంద్రశేఖర్ వీరేశం, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గంగారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలో..

డిచ్‌పల్లి: గృహజ్యోతి పథకాన్ని అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిచ్‌పల్లి ట్రాన్స్‌కో ఏఈ సాయిలు కోరారు. మండలంలోని ముల్లంగి(ఐ) గ్రామంలో గురువారం ఆయన గృహజ్యోతి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఈ పథకం కింద 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చేందుకు నిర్ణయించిందన్నారు. అర్హులైన వారు తమ వివరాలను ట్రాన్స్‌కో సిబ్బందికి అందజేయాలని సూచించారు.

సంక్షిప్తం

జీపీ పాలకవర్గాలకు సన్మానం



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని రాంపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) పరిధిలోని వివిధ గ్రామాల జీపీ పాలకవర్గ సభ్యులను గురువారం సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్ ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు తిరుపతి, సత్యనారాయణ, తేలు గణేష్, నర్సయ్య, మోహన్, సంతోష్, రఘురామ్, రమేష్, సొసైటీ ఉపాధ్యక్షుడు స్వామి, డైరక్టర్లు, సీఈవో నాగరాజు, సిబ్బంది నాగేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన వడ్ల లింగం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి గురువారం గ్రామానికి చెందిన డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి రూ.10వేల నగదును అందజేశారు. నాయకులు రాజేందర్, భాస్కర్‌రెడ్డి, భానుచందర్, నవీన్, రమేష్, ప్రసాద్, సంపత్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి



సిరికొండ: విద్యార్థులు పరీక్షలపై భయం పెట్టుకోకుండా ఇష్టపడి చదవాలని, దీంతో ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణుడు లాభిషెట్టి మహేష్ అన్నారు. సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో గురువారం ది టానిక్ టాక్ ఫర్ ఫ్లైయింగ్ వింగ్స్ ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని పని చేస్తే విజయం సొంతమవుతుందన్నారు. విజ్ఞ మహేందర్, సలవడి వెంకటేష్, ప్రిన్సిపాల్ నర్సయ్య, సాల్మన్ పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ సభ్యురాలిని కలిసిన జిల్లా నాయకులు



ఖలీల్ వాడి: టీఎస్పీఎస్సీ సభ్యురాలిగా నియమితులైన పాల్వాయి రజినిని గురువారం కాంగ్రెస్ నాయకుడు, జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గోర్త రాజేంధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. అమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన కమిటీ ఎన్నిక



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో గురువారం పీడీఎస్‌యూ కళాశాల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు నగర కమిటీ అధ్యక్షుడు అషూర్ తెలిపారు. అధ్యక్షుడిగా నాగేష్, ప్రధాన కార్యదర్శిగా సలీం, ఉపాధ్యక్షులుగా భాను, రంజాన్, సహాయ కార్యదర్శులుగా నసీర్, సంతోష్, కోశాధికారిగా అరుణ్ ఎన్నికయ్యారన్నారు. అలాగే 18 మంది విద్యార్థులు కమిటీ సభ్యులుగా ఉన్నారన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ నవీన్ గురువారం తెలిపారు. విద్యార్థులు మాలావత్ నితిన్, బుక్య రాహుల్‌ను హెచ్ఎం శ్రీనివాస్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి గంగామోహన్ అభినందించారు.

పేకాట స్థావరంపై దాడి

నిజామాబాద్ రూరల్: మండలంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలోగల పేకాట స్థావరంపై గురువారం పోలీసులు దాడి చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై మహేష్, సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి, పేకాడుతున్న ఏడుగురిని పట్టుకున్నారు. వారి నుంచి రూ.5200ల నగదు, 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

గ్రామాల్లో శుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి



మల్లారంలో పరిసరాలను శుభ్రం చేస్తున్న కార్మికులు



ధర్పల్లిలో చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

నిజామాబాద్ రూరల్: గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాముఖ్యతను ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారి డీఎల్‌పీవో నాగరాజు పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని మల్లారం గ్రామంలో చెత్తను జీపీ కార్మికులు శుభ్రం చేశారు. పనులను డీఎల్‌పీవో పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కేశాపూర్ గ్రామంలో రూ.500 గ్యాస్ సిలెండర్ల పథకం కోసం పరిశీలన చేశారు. ఎంపీడీవో మల్లేష్ , ఎంపీవో మధురిమ, సూపరింటెండెంట్ ప్రవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

ధర్పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. పంచాయతీ కార్మికులు చెత్తను ఊడ్చి, పిచ్చి మొక్కలను తొలగించారు. పనులను అధికారులు పరిశీలించారు.

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో చేపట్టిన పారిశుధ్య పనులను మండల ప్రత్యేకాధికారి రాజేందర్, ఎంపీడీవో గోపిబాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మురికి కాలువలన్నింటిని శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. పంచాయతీ కార్యదర్శి రాజలింగం, కారోబార్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగమూర్తి రమాబాయి అంబేడ్కర్



ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న నాయికులు

నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్ సిటీ: బీఆర్ అంబేడ్కర్ సతీమణి రమాబాయి అంబేడ్కర్ త్యాగమూర్తి అని ఎస్సీ మాల సంఘ ప్రతినిధులు అన్నారు. నగరంలోని పోచమ్మగల్లీలో గురువారం ఎస్సీ మాల సంఘం ఆధ్వర్యంలో రమాబాయి అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రమాబాయి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. సమాజంలో ఎదురవుతున్న అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న అంబేడ్కర్‌కు ఆమె వెంట నిలిచారన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయినులను సంఘ ప్రతినిదులు సన్మానించారు. నాయకులు ఇస్మాయిల్, రాజేంద్ర ప్రసాద్, రాకేష్, లక్ష్మి, రమేష్, అభిలాష్, సత్యమ్మ, నిరంజన్, రాజు, సునీల్ కుమార్, సురేష్, ప్రవీణ్, అశోక్ పాల్గొన్నారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): జీపీ కార్మికులందరిని ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు అందించాలని జీపీ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం మండలకేంద్రంలో ఎంపీడీవో లింగంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. యూనియన్ ప్రతినిధులు వెంకన్న, సీహెచ్ సాయాగౌడ్, గంగమల్లు, గోసంగి రాములు, లక్ష్మణ్, సురేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,300	వెండి (కిలో)	74,400
22 క్యారెట్స్	59,477	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	30	50
పుదీనా	25	50	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఈగల్ (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	యాత్ర-2 (తెలుగు) - 1.30, 10.35; అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ (తెలుగు) 4.35, లాల్ సలామ్ (తెలుగు) 7.35
స్క్రీన్-3	హనుమాన్ (తెలుగు) - 7.25; లాల్ సలామ్ (తెలుగు) - 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-2	తేరి బాతోమే (హిందీ) - 12.30; హనుమాన్ (హిందీ) - 3.40, ఈగల్ (తెలుగు) - 7.00, 10.20
స్క్రీన్-3	యాత్ర-2 (తెలుగు) - 10.25, 4.20, 7.15, 10.10
స్క్రీన్ -4	కెమెరామెన్ (తెలుగు) - 12.25; తేరి బాతోమే (హిందీ) - 3.40, 6.50, 10.00
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	కిస్మత్ (తెలుగు)
లలితామహల్	ఈగల్ (తెలుగు)
విజయ్	లాల్ సలామ్ (తెలుగు)- 11.15, 6.15; యాత్ర-2 (తెలుగు) - 2.15, 9.15

మెస్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెయూ హాస్టల్స్ మెస్ బిల్లులను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ కార్యదర్శి జయంతి డిమాండ్ చేశారు. తెయూ క్యాంపస్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పీజీ, ఇంటిగ్రేటెడ్ విద్యార్థులకు నెలకు రూ.3వేలు ఫెలోషిప్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్‌మెంట్స్ నిధులు విడుదల చేయాలన్నారు. నాయకులు రవీందర్, అక్షయ్, ఆకాష్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి..

తెయూ హాస్టల్స్ మెస్ ఛార్జీల నమోదులో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్కగణేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం తెయూలో సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గణేష్ మాట్లాడుతూ.. అధికారులు వెంటనే సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు అనిల్, విష్ణువర్ధన్, రాకేష్, రాము, నవీన్ పాల్గొన్నారు.

తోపుడు బండ్ల పంపిణీ



నిజామాబాద్ సిటీ: నగరంలోని బర్కత్‌పుర రోటరీ కార్యాలయంలో గురువారం రోటరీ క్లబ్ నిజామాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ మొయినాబాద్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు నాలుగు చక్రాల బండిలను(తోపుడు బండ్లు) అందజేశారు. రోటరీ గవర్నర్(2026– 27) ఉదయ్ పిల్లాని, క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రతినిధులు జితేంద్రమాలాని, హనుమంత్ రెడ్డి, ప్రసన్న కుమారి, బాబురావు, ప్రకాష్ మిట్టల్, బెజుగం అశోక్, హరిప్రసాద్, రాజ్‌కుమార్ సుబేదార్, జ్ఞాన ప్రకాష్, పార్సి రాజేశ్వర్, శ్యామ్ అగర్వాల్, గోపాల్ సోనీ, సతీష్ షాహ్, శ్రీరామ్ సోనీ, జుగల్ సోనీ, శ్రీకాంత్ జవహర్, అంకిత్ సోనీ, గోవింద్ జవహర్ తదితరులు పాల్గొన్నారు.